UTF

# ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

# A.P.UNITED TEACHERS' FEDERATION

Ph No: **27677242** Fax No: **27650366** **email: aputf2000@yahoo.com**


**ప్రచురణార్థం** తేది: 09.12.2011

# గిరిజన పాఠశాలల్లోనూ సాధారణ నిబంధనల ప్రకారమే పదోన్నతులు

## - ట్రిబ్యునల్ తీర్పు

మన్యం ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలల్లోని ఉపాధ్యాయ పోస్టులలో పదోన్నతులను సాధారణ నిబంధనల ప్రకారమే సీనియారిటీని అనుసరించి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ట్రిబ్యునల్ స్పష్టం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం 2010 జనవరి 10నాడు జి.ఓ.నెం.3 ద్వారా మన్యం ప్రాంతంలోని విద్యా సంస్థలలో గల ఉపాధ్యాయ పోస్టులలో 100 శాతం స్థానిక గిరిజనులనే నియమించాలని అదేశించింది. ఆ ఉత్తర్వులను ప్రత్యక్ష నియామకాలతోపాటు పదోన్నతులకు కూడా అన్వయింప జేయాలని కొందరు ట్రిబ్యునల్ ని అశ్రయించి 2009లో మధ్యంతర ఉత్తర్వులు పొందారు ఆ ఉత్తర్వులనుఅమలుపరుస్తూ 19.12.2009 నాడు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎ.కె.టిగిడి 9200 మెమోద్వారా పదోన్నతి పోస్టులలో కూడా 100శాతం గిరిజనులనే నియమించాలని, 2000 జనవరి10తర్వాత ఇచ్చిన పదోన్నతులను సమీక్షించాలని అదేశించారు. ఈ అదేశాలతో ప్రభావితమై పదోన్నతి కోల్పోయే గిరిజనేతర ప్రధానోపాధ్యాయులు కొందరు 2010లోనే 9200 మెమోను సవాలు చేస్తూ ట్రిబ్యునల్ని ఆశ్రయించగా, ట్రిబ్యునల్ అమెమోను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ వివాదంపై పలువురు పరస్పర విరుద్ధమైన వాదనలతో ఉపాధ్యాయుల ట్రిబ్యునల్లో కేసులు వేశారు. ట్రిబ్యునల్ఈ కేసులన్నింటినీ డివిజన్ బెంచికి బదిలీ చేసి సుదీర్ఘకాలంపాటు విచారించింది. ఇరుపక్షాల వాదనలు, ప్రభుత్వ వాదననూ విన్న అనంతరం నవంబర్ 28న 50పేజీల తుదితీర్పును ట్రిబ్యునల్ చైర్మన్ డాక్టర్ జి. యతి రాజులు, సభ్యులు ఎ.కె.గోయల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ వెలువరించింది.

**తుది తీర్పులోని ముఖ్యాంశాలు**

1. జి.ఓ.నెం.3 సాంఘీక సంక్షేమశాఖ తేది.10.01.2000 ఉత్తర్వులు ప్రత్యక్ష నియామకాలకు మాత్రమే వర్తిస్తుంది. పదోన్నతులకు వర్తించదు.
2. జి.ఓ.నె.3ను 10.01.2000నాడు విడుదల చేసినందున, ఆ తేది నుండి మాత్రమే అమలులోకి వస్తుంది. వెనుకటి తేది నుండి అమలు జరపరాదు.
3. పదోన్నతులలో కూడా 100శాతం గిరిజనులకు రిజర్వేషన్ అమలు జరపాలని గిరిజన సంక్షేమ మఖ్యకార్యదర్శి 19.12.2009 నాడు విడుదల చేసిన మెమో నెం.9200 మరియు దానికి అనుబంధంగా 01.01.2010 నాడు గిరిజన సంక్షేమ కమీషనర్ విడుదల చేసిన మెమోనెం. కె2/9203/2009లను చెల్లనేరవంటూ కొట్టివేసింది.
4. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు మన్యం ప్రాంతంలోనేగాక మైదాన ప్రాంతంలో కూడా ఉన్నందున పిర్యాదిదారల సీనియారిటీకి రక్షణ కల్పించాలి.
5. కక్షిదారలు (పిటీషనర్స్)తో పాటు, 2000 సంవత్సరం కంటే ముందుగా నియామకమైన గిరిజనేతరులందరినీ వారి సీనియారిటీ ప్రకారం పదోన్నతులకు పరిగణించాలి. పదోన్నతులలో సాధారణ నిబంధనల ప్రకాంమే ఎస్సీ (15%), ఎస్టీ (6%) రిజర్వేషన్లు అమలు జరపాలి. ఈ తీర్పు ప్రతి గురువారం రాత్రి వెలువడింది.

పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు జరిపే విషయమై వివాదం కారణంగా గత 2 సంవత్సరాలుగా పదోన్నతులు నిలిచిపోయి పాఠశాలలు, ఉపాధ్యాయులు నష్టపోయారని, తుది తీర్పును ట్రిబ్యునల్ విడుదల చేసినందున జాప్యంలేకుండా వెంటనే పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం నాడు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వర రావు మరియు రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్. రవిలు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎ.విద్యాసాగర్, కమీషనర్ సోమేష్ కుమార్‌లను కలిసి ప్రాతినిధ్యం జరిపారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు.

పదోన్నతుల కౌన్సిలింగ్ కోసం షెడ్యూల్‌ను సోమవారం నాటికి ప్రకటింస్తామని, ఈలోగా సీనియారిటీ జాబితాలు సిద్దం చేసుకోవాలని అన్నీ జిల్లాల గిరిజన సంక్షేమాధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు.

**(ఎన్. నారాయణ)** **(ఐ. వెంకటేశ్వర రావు)**